ఊరంతా సంబరం



ఇచ్ఛాపురం రూరల్: కళాకారుడి కాళికా నృత్యం



కంచిలి: అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: గ్రామాల్లో అమ్మవార్ల పండుగలు వేడుకగా జరుగుతున్నాయి. దీంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఇచ్ఛాపురం మండలం లండపుట్టుగ-కమలాయిపుట్టుగ గ్రామాల్లో జరుగుతున్న అసిరిపోలమ్మ గ్రామ దేవత సంబరాలు సోమవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తాడేపల్లి గూడెంకు చెందిన నవ దుర్గల నాట్య విన్యాసం, బారువ రమేష్ కాళీమాత వేషధారణ, ఎక్కలూరు జలకన్య వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కంచిలి మండలం ఎంపీపీ పైలా దేవదాస్‌రెడ్డి, ఇచ్ఛాపురం వైఎస్సార్‌సీపీ నాయకుడు చాట్ల తులసీదాసురెడ్డి తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

కంచిలి: కేసరపడ గ్రామంలో గ్రామదేవత సింధు పోలమ్మ ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. తొమ్మిది రోజుల ఈ ఉత్సవాలు మంగళవారంతో ముగియనున్నాయి. సోమవారం కూడా అమ్మవారిని గ్రామ పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగించారు. అమ్మవారితోపాటు కాళికా వేషధారణ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. మరోవైపు ఎగ్జిబిషన్ సందడి కూడా నెలకొంది.



ఇచ్ఛాపురం రూరల్: వివిధ దేవతా వేషధారణలో చిన్నారులు



ఇచ్ఛాపురం రూరల్: నవ దుర్గల నాట్య విన్యాసం



కంచిలి గ్రామంలో ఏర్పాటు చేసిన కళారూపకం



కంచిలి: ఊరేగింపులో కాళికా నృత్యం

ధనుంజయరెడ్డికి జాతీయ పురస్కారం ప్రదానం



ఇచ్ఛాపురం రూరల్: పురస్కారం అందుకుంటున్న ధనుంజయరెడ్డి



నందిగాం: మోహనరావుకు పురస్కారం అందజేస్తున్న సంస్థ సభ్యులు

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్‌సీపీ జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శి, ప్రముఖ జానపద కళాకారుడు తిప్పన ధనుంజయరెడ్డి జ్ఞాన బుద్ధ జాతీయ పురస్కారం అందుకున్నారు. ఒంగోలులో ఆదివారం జరిగిన తెలుగు వెలుగు సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు-2024 కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందించారు.పాతికేళ్లుగా శాస్త్రీయ సంగీతం, జానపద పండారీ భజన, కోలాటం వంటి రంగాల్లో సేవలకు గానూ ఈ పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు. పురస్కారం అందుకున్న ధనుంజయరెడ్డికి జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి అభినందించారు.

మోహనరావుకు కూడా..

నందిగాం: రంగస్థల, పౌరాణిక, భజన కళారంగంలో చేసిన సేవలను గుర్తిస్తూ నరేంద్రపురం గ్రామానికి చెందిన జీరు మోహనరావుకు తెలుగు వెలుగు సాహితీ సాంస్కృతిక సంస్థ జ్ఞాన బుద్ధ పూర్ణ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఈయనను పలువురు అభినందించారు.

అభిమానుల రక్తదానం

ఇచ్ఛాపురం: సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడులకను అభిమానులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ధనరాజ్ తులసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని మహిళా జూనియర్ కళాశాల ఆవరణలో లయన్స్ బ్లడ్‌బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో ఎన్టీఆర్ అభిమానులు

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

కాశీబుగ్గ: ఎయిడ్స్‌పై అవగాహన అవసరమని వక్తలు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ సలహా మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంతో కాశీబుగ్గలో అంతర్జాతీయ దీప స్మృత్యాంజలి దినోత్సవాని ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు. పలువురు వైద్యులు మాట్లాడుతూ.. హెచ్‌ఐవీతో చనిపోయిన వారిని గుర్తు చేసుకుంటూ వారిపై ప్రేమ, సంఘీభావం తెలియజేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీకాంత్, డాక్టర్ విజయ్‌కుమార్, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం జిల్లా రిసోర్స్ పర్సన్ హనుమంతు నాగభూషణరావు, గెస్ట్ పీఎం నిరంజన్, ఐసీటీసీ కౌన్సిలర్ పద్మ, వైసీబీపీయూ సిబ్బంది పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న దృశ్యం

• కరుణించిన వరుణుడు



మండువేసవిలో వరుణుడు కరుణించాడు. పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లో సోమవారం సాయంత్రం నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకూ భారీ వర్షం కురిసింది. దీంతో పగలంతా ఎండవేడితో అల్లాడిన ప్రజలకు ఉపశమనం కలిగింది. ఈ వర్షం వేసవి దుక్కులకు అనుకూలమని రైతులు తెలిపారు. కాశీబుగ్గ/వజ్రపుకొత్తూరు రూరల్

23న ద్విచక్రవాహనాల వేలం

వజ్రపుకొత్తూరు రూరల్: పలు మద్యం కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పలాస వద్ద ఈనెల 23న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎస్‌ఈబి స్టేషన్ అధికారి పి.వి.గిరిబాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి కలిగిన వారు అధార్ కార్డుతో పాటు రూ. వెయ్యి డిపాజిట్ చెల్లించాలన్నారు. వేలం పాట పాడుకున్నవారికి ప్రభుత్వ నిబంధనలు అనుసరించి వాహనాలు అందిస్తామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి 33 కేవీ విద్యుత్‌సబ్ స్టేషన్ రూరల్ ఫీడర్‌లో మరమ్మతులు చేపడుతున్నారు. దీంతో వాటి పరిధిలోని పలు గ్రామాలకు మంగళవారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ సరఫరాకు అంతరాయం కలుగుతుందని కోటబొమ్మాళి విద్యుత్‌శాఖ ఏఈ బి.వి.సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చీపుర్లపాడు, చుట్టుగుండం, చలమయ్యపేట, కన్నేవలస, తర్లిపేట, ఊడికిలపాడు, వరహాలమ్మపేట తదితర గ్రామాలకు సరఫరాను నిలిపివేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మంత్రి అప్పలరాజు గెలుపు తథ్యం



దువ్వాడ రవి

పలాస: పలాస నియోజకవర్గంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు రెండో సారి ఎమ్మెల్యేగా గెలుపు తథ్యమని పలాస జేసీఎస్ కన్వీనరు దువ్వాడ రవి చెప్పారు. కనీసం ఆరు వేలు ఓట్ల మెజారిటీతో గెలుపు ఖాయమని సోమవారం విలేకరులతో అన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో మెజార్టీ రావడం ఖాయమని చెప్పారు.

అనుమతి లేకుండా పెట్రోల్ అమ్మితే చర్యలు

వజ్రపుకొత్తూరు రూరల్: ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున దుకాణాలు, పాన్‌షాపులలో పెట్రోల్, డిజల్ అమ్మకాలు చేపడితే చర్యలు తప్పవని స్థానిక ఎస్సై సి.హెచ్.రామారావు అన్నారు. అలాగే అనుమతులు ఉన్న పెట్రోల్ బంకులో సైతం వాహనాలకు కాకుండా విడిగా పెట్రోల్, డిజల్‌లను అమ్మకాలు చేపట్టరాదని సూచించారు. ఈ మేరకు పెట్రోల్ బంక్‌లకు సోమవారం నోటీసులు అందించారు.

సేవా సంఘం ఆర్థిక సాయం



సాయాన్ని అందజేస్తున్న సంఘం సభ్యులు

సంతబొమ్మాళి: మండలంలోని రుంకు గ్రామానికి చెందిన జై హనుమాన్ సేవాసంఘం సభ్యులు ప్రమాదవశాత్తు గాయపడిన బారికివాడుకి ఆర్థిక సహాయం చేసి ఆదర్శంగా నిలిచారు. సేకరించిన 92,900 రూపాయలను బాధితుడి భార్యకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పోలాకి కృష్ణమూర్తి, టంకాల బాబూరావు, లోల్ల శ్రీనివాసరావు, రాజు ఉన్నారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కంచిలి: మఠం సరియాపల్లి గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియెట్‌లో ప్రవేశం పొందేందుకు ఈ నెల 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్.శివప్రసాద్ కోరారు. ఈ మేరకు సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో ప్రవేశం పొందటానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బాలికలకు హాస్టల్ వసతి ఉందన్నారు.

జీడికి మద్దతు ధర కల్పించాలి



మాట్లాడుతున్న రైతు సంఘం నాయకుడు

కాశీబుగ్గ: జీడిపిక్కలకు మద్దతు ధర కల్పించాలని జీడి రైతుల సంఘట జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనారి మోహనరావు కోరారు. 80 కిలోల జీడిపిక్కల బస్తాకు రూ.16 వేలు మద్దతు ధర ప్రకటించి ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాశీబుగ్గలోని సీఐటీయూ కార్యాలయంలో జీడి రైతు కృష్ణారావు అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఏడాది పంట కాలంలో వర్షాభావ పరిస్థితులతో పంటను రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. జీడి రైతులకు బీమా అమలు చేసి ఆదుకోవాలని కోరారు. సమావేశంలో రైతు సంఘాల ప్రతినిధులు టి.భాస్కరరావు, కె.గురయ్య, అంబటి రామకృష్ణ, సీహెచ్ వేణుగోపాల్, ఎం.బాలానందం, టి.సురేష్, బి.మధు, వై.జోగారావు, అర్లి దానేసు, పి.ప్రకాష్, కె.రాజారావు, ఎస్.గణపతి ఉన్నారు.

జేసీఐ ప్రతినిధులకు సత్కారం

ఇచ్ఛాపురం: పల్లెప్రాంతాలు, గ్రామాల్లో జూనియర్ చాంబర్ ఆఫ్ ఇండియా (జేసీఐ) చేస్తున్న సేవలు అభినందనీయమని జేసీఐ జోన్ వైస్ ప్రెసిడెంట్ సెనెటర్ సాయిసుధీర్ అన్నారు. విశాఖలోని ఓ హోటల్‌లో జేసీఐ జోన్-4 మిడ్‌కాన్ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇచ్ఛాపురం శాఖ వివిధ విభాగాల్లో చేసిన సేవలను కొనియాడారు. ఇచ్ఛాపురం జేసీఐ ప్రతినిదులు స్వరూప్‌కుమార్, నవీన్, ప్రేమ్‌సాయి, గౌరీశంకర్, హరీష్‌కుమార్, ప్రవీణ్‌కుమార్‌లను సత్కరించారు. కార్యక్రమంలో జేసీఐ జోన్ అడ్వయిజర్ రజిత పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న ఇచ్ఛాపురం అధ్యక్షుడు స్వరూప్‌కుమార్

ఆహార పొట్లాలు పంపిణీ

కవిటి: ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని సీహెచ్ కపాసుకుద్ధికి చెందిన ఆయన అభిమాన సంఘం సోమవారం సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టింది. బర్త్‌డే కేక్ కట్‌చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక దేవాలయాల్లో ఎన్టీఆర్ గోత్రనామాలతో అర్చనలు చేయించారు. అనంతరం 300 పులిహోరపొట్లాలను జాతీయ రహదారి డ్కక్కన ఉన్న వృద్ధులు, యాచకులు, పేదలు, చిన్నారులకు పంపిణీ చేశారు.



ఆహార పొట్లాల్ని అందిస్తున్న అభిమానులు

ఏటీఎంను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

వజ్రపుకొత్తూరు రూరల్: జిల్లాలో అతి పెద్ద మత్స్యకార గ్రామం నువ్వలరేవు. సుమారు 12 వేల మంది జనాభా ఉంది. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా నేడు గ్రామంలో అనేక దుకాణాలు, షాపులతో నువ్వలరేవు వ్యాపార కేంద్రంగా మారుతోంది. అయితే ఆర్థిక లావాదేవీల కోసం కాశీబుగ్గ, పలాసతో పాటు ఇతర సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. జనాభా అవసరాల మేరకు ఏటీఎంను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వైభవంగా జ్ఞానయజ్ఞం

టెక్కలి: స్థానిక కంద్రవీధిలో రాధాకృష్ణ సంకీర్తన ప్రేమ మండలి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో సప్తాహం జ్ఞాన యజ్ఞం ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. చంద్రశేఖరస్వామి ఆలయ ప్రాంగణంలో మహంత్ మధన్ గోపాల్‌దాస్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా భాగవత ఉపన్యాసం, అష్ట ప్రహరీ హరినామ సంకీర్తన నిర్వహించారు.



జగన్నాథస్వామి అలంకరణ

అపూర్వ కలయిక



పలాస మండలం బొడ్డపాడు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-96 మధ్యలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దీనికి చదువుకున్న పాఠశాలే వేదికైంది. ఈ సందర్భంగా చదువుకున్న రోజులను నెమరి వేసుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చదువు చెప్పిన ఆనాటి గురువులను సత్కరించి గౌరవించారు. గ్రూపు ఫొటోలను తీసుకొని సందడి చేశారు. కాశీబుగ్గ

క్లుప్తంగా

పోస్టల్ కార్యాలయంలో ఆధార్ సేవలు

టెక్కలి: డివిజన్ కేంద్రమైన టెక్కలిలోని హెడ్ పోస్టల్ కార్యాలయంలో ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నట్లు బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ ఎస్.భానోజీరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అలాగే రామజన్మభూమి ఆల్బమ్ సావనీర్ అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు

నందిగాం: వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాఖా గ్రంథాలయాధికారి ఎస్.ఉదయ్‌కిరణ్ అన్నారు. వేసవి శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేసవి సెలవును వృథా చేయకుండా గ్రంథాలయాలకు వచ్చి వివిధ రకాల పుస్తకాలను చదివి జ్ఞానం పొంపోందించుకోవాలని సూచించారు. జూన్ ఏడో తేదీ వరకూ వేసవి శిబిరాలు కొనసాగుతాయన్నారు.

తిరుపతిలో రేగులపాడు తప్పెటగుళ్ల ప్రదర్శన



తప్పెటగుళ్లు ప్రదర్శన ఇస్తున్న రేగులపాడు కళాకారులు

పలాస: పలాస మండలం రేగులపాడు గ్రామానికి చెందిన పీత గంగయ్య బృందం తప్పెటగుళ్ల ప్రదర్శనకు తిరుపతి గంగ జాతరలో అవకాశం లభించింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ జాతరలో తప్పెటగుళ్ల ప్రదర్శన చేసి అక్కడ ప్రజలచేత ప్రశంసలు అందుకున్నారు. అక్కడ వీరు ప్రదర్శించడంపై రంగోయి గ్రామానికి చెందిన గిడుగు రామ్మూర్తి తెలుగు భాష, జానపద కళాపీఠం అధ్యక్షుడు బద్రి కూర్మారావు అభినందనలు తెలియజేశారు.

సంపద తయారీ కేంద్రాల పరిశీలన



కె.కొత్తూరులో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

టెక్కలి: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలతో ఆయా పంచాయతీల్లో ఆదాయ వనరులు సమకూర్చుకోవాలని డీఎల్‌పీవో ఐ.వి.రమణ సూచించారు. టెక్కలి మండలం కె.కొత్తూరు, చాకిపల్లి గ్రామాల్లోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ.. ప్రతీ పంచాయతీలో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాటిలో పనిచేస్తున్న క్లాప్ మిత్రలంతా సమిష్టిగా పనిచేసి తడి, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. ఇక్కడ తయారు చేసిన ఎరువులను రైతులకు అమ్మకాలు చేయాలన్నారు. ఈవోపీఆర్‌డీ బి.మల్లేశ్వరరావు, రిసోర్స్‌పర్సన్ పి.ఆనందరావు, పంచాయతీ కార్యదర్శి చంద్రరావు ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో శివగణార్చన



సమూహికంగా గణార్చన చేస్తున్న శివభక్తులు

నందిగాం: మండలంలోని పెద్ద తామరాపల్లిలో సోమవారం భక్తి శ్రద్ధలతో సామూహికంగా శివగణార్చనలు నిర్వహించారు. వీరభద్ర స్వామి సంబర మహోత్సవంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పందిరి రాట వేయడం, దేవున్ని దించి విశేష అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం 80 జంటలు దీక్షలు స్వీకరించి మేళతాళాలతో, పాటలతో గణార్చన నిర్వహించారు. సాయంత్రం మహిళలతో కోలాటం, దేవుని తిరువీధి కార్యక్రమం చేపట్టారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.